# అక్షర దర్బార్

వెల ₹5

www.aksharadarbar.com

voice of the people

శనివారం 22, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :38 | పేజీలు :04




## నిర్లక్ష్యం వద్దు


04

- పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

## పోక్సో బాధితుల ఖాతాల్లో రూ. 20.75 లక్షలు

- మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్
- భరోసా సెంటర్ సేవలపై సమీక్ష





# కడియం కార్నర్ చేస్తున్నారా..?

- రెండు వర్గాల మధ్య ముదిరిన ఆధిపత్య పోరు
- కడియం శ్రీహరి తీరుపై పాత కాంగ్రెస్ నేతల ఆగ్రహం

02

స్టేషన్‌లో ఎమ్మెల్యే వర్సెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ..!

సింగాపురం ఇందిరను పక్కన పెట్టారనే టాక్ !

కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త నేతల మధ్య పంచాయితీ నడుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు, పరకాల, పాలకుర్తితో పాటు పలు చోట్ల అధికార పార్టీలో ఆధిపత్య పోరు సాగుతోంది. ముఖ్యంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో పతాకస్థాయికి చేరింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న సింగాపురం ఇందిరను పక్కన పెట్టారనే టాక్ వినిపిస్తోంది. అంతేగాక రాజకీయంగా ఆమెను తొక్కేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన తర్వాత అందరిని కలుపుకొని పోవాల్సిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి... కేవలం తన వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని ఇందిర అనుచరులు మండిపడుతున్నారు. ఇన్నాళ్లు కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలు, నాయకులను పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమాచారం కూడా లేకపోవడంతో ఇందిర వర్గం తీవ్ర అసంతృప్తితో రగిలిపోతోంది. ఈ క్రమంలోనే ఈనెల 16న సీఎం రేవంత్‌రెడ్డి సభకు ఆమె హాజరు కాకపోవడం చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే తీరుతో విసుగెత్తిన కొందరు కీలక నేతలు మరోమారు కడియం శ్రీహరిపై అధిష్టానానికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలతో కేడర్‌లో గందరగోళం నెలకొంది.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- కావాలనే ఇందిరను తొక్కేస్తున్నారంటూ ఆరోపణలు
- ఇందిరమ్మ కమిటీల్లోనూ అన్యాయం చేశారంటూ మండిపాటు
- ఇటీవల సీఎం సభకు ఆహ్వానించలేదని ఆవేదన
- ఏఐసీసీ పెద్దలను కలిసే యోచనలో పాత నేతలు
- అవసరమైతే ఢిల్లీలో ఆందోళన చేస్తామంటూ హెచ్చరిక

## ఇసుక క్వారీల్లో దాహార్తి వేదన..!

05

- కనీస సౌకర్యాలు కల్పించని అధికారులు
- మెయింటెనెన్స్ పేరుతో చార్జీలు కడుతున్న
- కనీసం కన్నెత్తి చూడని ఆ అధికారి
- పట్టించుకోవాలంటూ డ్రైవర్ల వేడుకోలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో ఇసుక లారీ డ్రైవర్ల దాహార్తి వేదనలు మిన్నంటుతున్నాయి. అసలే నిండు ఎండాకాలం పైగా గోదావరి తీరం కావడంతో ఉక్కపోతల నడుమ ఇసుక లారీ డ్రైవర్ల దాహార్తి కేకలు వర్ణనాతీతమని చెప్పుకోవచ్చు. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 1000 మంది ఇసుక లారీలతో డ్రైవర్లు ఈ ప్రాంతంలోని ఇసుక క్వారీలకు వస్తుండగా కనీస సౌకర్యాలు కల్పించడంలో సంబంధిత శాఖ విభాగం ఫెయిల్ అయ్యిందని లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ సైట్ నుంచి ఇసుక డీడీ బుక్ చేసుకునేటప్పుడే ఒక్కో లారీకి సర్వీస్ ఛార్జ్ పేరుతో రూ.130, రోడ్డు డ్యామేజ్ పేరుతో రూ.300లు ఛార్జీలు సంబంధిత డిపార్ట్‌మెంట్ వసూలు చేస్తుందని అందులో కొంతైనా కనీసం తాగు నీటి సదుపాయం కల్పించకుండా తీవ్రం ఇబ్బందులకు గురి చేస్తుందని డ్రైవర్లు వాపోతున్నారు. అక్కడున్న సిబ్బందిని అడిగితే నీళ్లు లేవు ఎక్కడికెళ్లి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ దురుసుగా వ్యవహరిస్తున్నారని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస మానవత్వంతోనైనా సంబంధిత అధికారులు స్పందించి తమ దాహార్తిని తీర్చాలంటూ డ్రైవర్లు వేడుకుంటున్నారు.

– అక్షర దర్బార్, కాటారం

## ప్రజా శ్రేయస్సే పోలీసుల కర్తవ్యం

- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్
- కొంగాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



03



## రేపు గో ఆధారిత వ్యవసాయ అవగాహన సదస్సు

- ఉగాది పురస్కారాల కార్యక్రమానికి ఏర్పాట్లు
- 45 మంది రైతులకు పురస్కారాల అందజేతకు నిర్ణయం
- వివిధ జిల్లాల నుంచి సదస్సులో పాల్గొననున్న వెయ్యి మంది రైతులు
- జేబీడీ సొసైటీ అధ్యక్షుడు సిరికొండ తిరుపతిరావు వెల్లడి

03

శనివారం
22.03.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

# కడియం కార్నర్ చేస్తున్నారా?



- సింగాపురం ఇందిరను పక్కన పెట్టారనే టాక్ !
- స్టేషన్‌లో ఎమ్మెల్యే వర్సెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ..!
- రెండు వర్గాల మధ్య ముదిరిన ఆధిపత్య పోరు
- కడియం శ్రీహరి తీరుపై పాత కాంగ్రెస్ నేతల ఆగ్రహం
- కావాలనే ఇందిరను తొక్కేస్తున్నారంటూ ఆరోపణలు
- ఇందిరమ్మ కమిటీల్లోనూ అన్యాయం చేశారంటూ మండిపాటు
- ఇటీవల సీఎం సభకు ఆహ్వానించలేదని ఆవేదన
- ఏఐసీసీ పెద్దలను కలిసే యోచనలో పాత నేతలు
- అవసరమైతే ఢిల్లీలో ఆందోళన చేస్తామంటూ హెచ్చరిక

**అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త నేతల మధ్య పంచాయితీ నడుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు, పరకాల, పాలకుర్తితోపాటు పలు చోట్ల అధికార పార్టీలో ఆధిపత్య పోరు సాగుతోంది. ముఖ్యంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో పతాకస్థాయికి చేరింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న సింగాపురం ఇందిరను పక్కన పెట్టారనే టాక్ వినిపిస్తోంది. అంతేగాక రాజకీయంగా ఆమెను తొక్కేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన తర్వాత అందరినీ కలుపుకొని పోవాల్సిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి... కేవలం తన వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని ఇందిర అనుచరులు మండిపడుతున్నారు. ఇన్నాళ్లు కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలు, నాయకులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమాచారం కూడా లేకపోవడంతో ఇందిర వర్గం తీవ్ర అసంతృప్తితో రగిలిపోతోంది. ఈక్రమంలోనే ఈనెల 16న సీఎం రేవంత్‌రెడ్డి సభకు ఆమె హాజరుకాకపోవడం చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే తీరుతో విసుగెత్తిన కొందరు కీలక నేతలు మరోమారు కడియం శ్రీహరిపై అధిష్టానానికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్న ఈ పరిణామాలతో కేడర్‌లో గందరగోళం నెలకొంది.

## సీఎం సభకు డుమ్మా..

ఈనెల 16న స్టేషన్ ఘన్‌పూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ నిర్వహించారు. రూ. సుమారు 800 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కడియం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు ఉమ్మడి జిల్లాలోని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతోపాటు ముఖ్య నేతలంతా హాజరయ్యారు. అయితే.. సింగాపురం ఇందిర మాత్రం ఎక్కడా కనిపించలేదు. సీఎం పర్యటన సందర్భంగా నియోజకవర్గవ్యాప్తంగా కేడర్‌తో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.. రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రస్తుతం నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతున్న సింగాపురం ఇందిరను మాత్రం పక్కకు పెట్టారనే టాక్ వినిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరికి గట్టి పోటీ ఇచ్చి ఓటమిపాలైన ఇందిరను కావాలనే కార్నర్ చేస్తున్నాడని ఇందిర అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందుకోసమే సీఎం సభ ఏర్పాట్ల విషయంలోనూ, సీఎంను నియోజకవర్గానికి ఆహ్వానించే విషయంలోనూ ఇందిరకు కనీస సమాచారం ఇవ్వలేదని అంటున్నారు. సాధారణ కార్యకర్తలా ఇందిరను ట్రీట్ చేశారని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ సభకు సైతం ఇందిర డుమ్మా కొట్టారని ఆమె సన్నిహితులు గుసగుసలాడుతున్నారు.

## ఇందిరమ్మ కమిటీల్లోనూ..

గత బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక అప్పటి ఉంచి కడియం శ్రీహరి, ఇందిర వర్గాల మధ్య వర్గప◌ోరు సాగుతోంది. కడియం చేరిక సమయంలో ఇందిరకు కాంగ్రెస్ హైకమాండ్ రకరకాల హామీలిచ్చినట్లు సమాచారం. నామినేటెడ్ పోస్టుతోపాటు కమిటీల్లోనూ తగిన ప్రాధాన్యత ఇస్తామన్న హామీలేవీ అమలుకాలేదని అంటున్నారు. అంతేగాక తనకు కార్పొరేషన్ చైర్మన్ ఇస్తామన్న హామీ కూడా అమలుకు నోచుకోకపోడంతో ఇందిర అధిష్టానంపై గుర్రుగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆరునెలల కింద ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీలో చిచ్చు రేపింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి వర్గం గ్రామాల్లో పెత్తనం చేస్తుండటంపై మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్న వారు తీవ్ర అసంతృప్తితో రగిలిపోవడమేగాక పలుచోట్ల ఎమ్మెల్యే దిష్టిబొమ్మలను దహనం కూడా చేశారు. కాంగ్రెస్‌లో మొదటి నుంచి ఉన్న తమకు ఇందిరమ్మ కమిటీల్లో ప్రాధాన్యత దక్కలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మండల పాత కాంగ్రెస్ నాయకులు గత అక్టోబర్‌లో టీ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఫిర్యాదు సైతం చేసిన సంగతి తెలిసిందే.

## అమీతుమీకి సిద్ధం

కడియం శ్రీహరి తీరుతో తీవ్ర అసంతృప్తిగా ఉన్న ఇందిర ఏఐసీసీ పెద్దల వద్ద తన గోడు వెల్లబోసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు పార్టీలో ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల్లోనూ ఏఐసీసీ పెద్దలు అండతోనే ఇందిర ఘన్ పూర్ ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారని ఆస్థాయిలో ప్రభావం చూపగల సత్తా ఇందిరకు ఉందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈక్రమంలోనే ఇన్ని రోజులు కడియం శ్రీహరి తీరును లైట్ గా తీసుకున్న ఇందిర ఇక అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. 20 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడితే తనను పక్కన పెడుతున్నారు అన్న ఆవేదనతో ఏఐసీసీ పెద్దల వద్ద తన విషయం తేల్చుకునేందుకు రెడీ అవుతున్నట్లు ఆమె అనుచరులు చెబుతున్నారు. దీంతో ఇందిర ఏం చేయబోతుందోనని కడియం వర్గీయులు సైతం ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. ఇటీవల జరుగుతున్న పరిణామాలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సైతం ఏం జరుగుతుందోనని అయోమయంలో పడ్డారని ప్రచారం జరుగుతోంది.

## అవసరమైతే ఢిల్లీలో ఆందోళన చేస్తాం..

స్టేషన్ ఘనపూర్‌లో ఇందిర వర్గీయులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే కడియం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామంటూ ఆవేదన వ్యక్తంచేశారు. స్వల్ప ఓట్లతో ఇందిర ఓటమిపాలైనా, పార్టీ అధికారంలోకి వచ్చిందని సంతోషపడ్డామని, అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ కార్యకర్తల బతుకులు బాగుపడతాయనుకున్నామని, కానీ కలలన్నీ కల్లలయ్యాయనా వాపోయారు. వేరే పార్టీలో గెలిచి మా పార్టీలోకి వచ్చిన కడియం మాపై పెత్తనం చేస్తే ఎలా అన్ని ప్రశ్నిస్తున్నారు. మేం జెండాలు మోసి జనాలను ముఖ్యమంత్రి సభకు తరలిస్తే... కడియం వర్గీయులకు స్టేజీ పాసులతో సహా వీఐపీ, వీవీఐపీ పాసులు కూడా ఎగరేసుకుపోయారన్నారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి చనిపోయిన కాంగ్రెస్ పార్టీని తికించింది ఇందుకోసమేనా అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇందిర లేకపోతే స్టేషన్ ఘనపూర్ లో కాంగ్రెస్ లేదని, కాంగ్రెస్‌లో ఉన్న వారికే మొదటి ప్రాధాన్యత అన్న కడియం మాట మార్చారన్నారు. మేం పదవులు, కాంట్రాక్టర్లు అడగడం లేదని, కనీసం



పార్టీలో మమ్మల్ని గుర్తిస్తే చాలని అన్నారు. ఎమ్మెల్యే కడియం పద్ధతి మార్చుకోకపోతే గాంధీభవన్‌కు వెళ్తామని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## రేపు గో ఆధారిత వ్యవసాయ అవగాహన సదస్సు

- ఉగాది పురస్కారాల పంపిణీకి ఏర్పాట్లు
- 45 మంది రైతులకు పురస్కారాల అందజేతకు నిర్ణయం
- వివిధ జిల్లాల నుంచి సదస్సులో పాల్గొననున్న వెయ్యి మంది రైతులు
- జేబీడీ సొసైటీ అధ్యక్షుడు సిరికొండ తిరుపతిరావు వెల్లడి



అక్షరదర్బార్, దామెర: హనుమకొండ జిల్లా దామెర మండలం గూడప్పాడ్ వద్ద గల ఎన్ఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం (జేబీడి సొసైటీ) గో ఆధారిత వ్యవసాయంపై అవగాహన సదస్సు, ఉగాది పురస్కారాల కార్యక్రమం నిర్వహించ తలపెట్టింది. ఉదయం 9 నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరిగే ఈ అవగాహన సదస్సు, ఉగాది పురస్కారాల కార్యక్రమంలో గౌరవ అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొననున్నారు. విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త ఎల్ జలపతి రావు పర్యవేక్షణలో ఈ సదస్సు, కార్యక్రమం జరగనుంది. గో ఆధారిత, ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల రైతులు, ప్రజలకు ప్రయోజనం అనే అంశంపై ప్రధానంగా ఈ అవగాహన సదస్సులో చర్చ జరగనుందని జేబీడీ సొసైటీ అధ్యక్షుడు సిరికొండ తిరుపతి రావు వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ సహా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 1000 మంది రైతులు ఈ సదస్సు, ఉగాది పురస్కారాల కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ప్రస్తుతం గో ఆధారిత, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు ఇక్కడ తమ అనుభవాలను రైతులకు తెలియజేస్తారని చెప్పారు. వ్యవసాయ అభివృద్ధి, రైతుల ఆదాయ పెంపుదలకు గో ఆధారిత వ్యవసాయానికి సంబంధించిన వివిధ విభాగాల్లో ప్రత్యక్షం, పరోక్షంగా తమ వంతు ప్రయత్నం చేస్తున్న వివిధ జిల్లాలకు చెందిన 45 మంది రైతులను గుర్తించి వారి సేవలకు గుర్తింపుగా ఉగాది పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు తిరుపతిరావు వెల్లడించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సహకార సంఘ సభ్యులు, ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నల్గొండ జిల్లాలోని రైతులను అవగాహన సదస్సు, ఉగాది పురస్కారాల కార్యక్రమానికి ఆహ్వానించినట్లు చెప్పారు. రైతులకు అవసరమైన సేంద్రియ, సహజ, గో ఆధారిత, స్వదేశీ, గ్రామీణ చేతివృత్తుల తయారుదారులు ఉచితంగా స్టాల్స్ పెట్టుకుని ఉత్పత్తులను ప్రదర్శించవచ్చని పేర్కొన్నారు. ఇక్కడ ప్లాస్టిక్ రహిత భోజన వసతులను ఏర్పాటు చేసినట్లు తిరుపతిరావు చెప్పారు.

### - త్వరలో ఆహార శుద్ధి పరిశ్రమ

భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండల కేంద్రం వద్ద త్వరలో ఆహార శుద్ధి పరిశ్రమను ఏర్పాటు చేయనున్నట్లు జేబీడీ సొసైటీ అధ్యక్షుడు సిరికొండ వెల్లడించారు. తమ సొసైటీలో 800 మంది సభ్యులు ఉన్నారని, 16 మంది డైరెక్టర్లతో రెండేళ్ల నుంచి జేబీడీ సొసైటీ పనిచేస్తుందని తెలిపారు. రైతులను గో ఆదారిత వ్యవసాయంలో ప్రోత్సహించటం, రేగొండ మండల కేంద్రంలో ఆహార శుద్ధి పరిశ్రమ పెట్టడం, రసాయనాలు లేని ఆహారం ప్రజలకు అందివటం, స్థానిక యువతకు ఉపాధి కల్పించటం, రైతుల ఆదాయాన్ని పెంచటం లక్ష్యంగా జేబీడీ సొసైటీ ముందుకు వెళ్తున్నట్లు తిరుపతిరావు తెలిపారు.

## వరుసకు బాబాయ్.. అయినా వదల్లేదు..

- తల్లితో ఎఫైర్ బిడ్డకు ప్రెగ్నెన్సీ
- వరుసకు చిన్నాన్నయ్యే దుర్మార్గుడి దారుణం
- గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్
- చైల్డ్‌లైన్ విచారణతో అసలు విషయం వెలుగులోకి..
- తొర్రూరులోని అమ్మ ఆస్పత్రిలో ఘటన
- దవాఖాన యాజమాన్యం, నిందితులపై కేసు నమోదు..



అక్షరదర్బార్, తొర్రూరు: రానురాను బంధాలకు విలువ లేకుండా పోతోంది. వావి వరుసలు మరిచి కామాంధులు రెచ్చిపోతున్నారు. కామంతో కళ్లుమూసుకొని అక్క, చెల్లి, బిడ్డ అనే తేడా లేకుండా.. లైంగికదాడులకు తెగబడుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా లాభం లేకుండా పోతోంది. ఇలాంటి దారుణమే మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో వెలుగు చూసింది. తల్లిని వలలో వేసుకొని బిడ్డకు కడుపు చేశాడో దుర్మార్గుడు. వరుసకు మరిదది అయ్యే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగించిన మహిళ సొంత కూతురుని ఆ దుర్మార్గుడి కామవాంఛకు బలి చేసింది. కామాంధుడి ఆకృత్యానికి చివరకు మైనర్ బాలిక గర్భం దాల్చింది. గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్ చేయగా చైల్డ్‌లైన్ అధికారుల రంగప్రవేశంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అబార్షన్ చేసిన ఆస్పత్రి యాజమాన్యంతోపాటు బాలికపై లైంగిక దాడి చేసిన వ్యక్తిత ◌ోపాటు సహకరించిన బాలిక తల్లిపై పోలీసులు రేప్, పోక్సో కేసులను నమోదు చేశారు.

### అసలేం జరిగింది

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన దంపతులు విభేదాలతో వేరువేరుగా ఉంటున్నారు. దీంతో భార్య తన కూతురుతో కలిసి మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ ప్రాంతంలో నివాసం ఉంటుంది. ఈ క్రమంలోనే ఆ మహిళకు మరిది వరుసయ్యే రాము అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. మహిళను వలలో వేసుకున్న దుర్మార్గుడు ఆమె కూతురుపైనా కన్నేశాడు. తల్లి ప్రోత్బలంతో పలుమార్లు బాలికపై లైంగిక దాడి చేయడంతో ఆమె గర్భం దాల్చింది. ఈ దారుణాన్ని బాధిత బాలిక కొద్ది రోజుల క్రితం అమ్మమ్మకు తెలిపింది. దీంతో బాలికకు తొర్రూరులోని అమ్మ ప్రైవేట్ ఆస్పత్రిలో అబార్షన్ నిర్వహించారు. దీనిపై చైల్డ్ లైన్ కు ఫిర్యాదులు అందడంతో అధికారులు విచారణ చేపట్టారు. దీంతో తల్లి, ఆమె ప్రియుడి దారుణాలు బయటపడ్డాయి. అబార్షన్ చేసిన ఆస్పత్రి యాజమాన్యంపై కేసు నమోదయింది. బాలికపై లైంగిక దాడి చేసిన రాము, సహకరించిన బాలిక తల్లిపై రేప్, పోక్సో కేసులు నమోదు చేసినట్లు తొర్రూరు సీఐ గణేష్ వెల్లడించారు.

## ప్రజాశ్రేయస్సే పోలీసుల కర్తవ్యం

- జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి
- కొంగాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



అక్షరదర్బార్, వాజేడు: ప్రజా శ్రేయస్సే పోలీసుల ప్రధమ కర్తవ్యమని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్. పి అన్నారు. ములుగు జిల్లా, వాజేడు మండలంలోని కొంగాల గ్రామంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆ పరిసర ప్రాంత వాసులకు శనివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి మాట్లాడుతూ నిత్య అవసరాలైన విద్య, వైద్యం అందక ఎవరు ఇబ్బంది పడకూడదని, ప్రజలకు విద్య వైద్యం అందుబాటులో ఉంటే ఆ ప్రాంత ప్రజలు అభివృద్ధివైపు అడుగులు వేస్తారని అన్నారు. కొంగాల వంటి సుదూర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలనే సదుద్దేశంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉన్నతంగా చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్రజలు గంజాయి సాగు చేయవద్దని, గంజాయి పంట పండించడం, రవాణా చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయ మాటలు విని మోసపోవద్దని, అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు తారాస పడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని అన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్లు మధు కుమార్, రవితేజ, ఏటూరునాగారం తేజ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొని పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, వెంకటాపురం సీఐ కుమార్, ఎస్సైలు రాజ్ కుమార్, తిరుపతి, కృష్ణ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖలో 10,954 ఉద్యోగాలు

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- జీపీవో పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్న ల్
- ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ

అక్షరదర్బార్, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. తెలంగాణలో గ్రామ పరిపాలనను మరింత పటిష్ఠం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల (GPO ) పోస్టులు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నూతన గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థకు జీపీఓగా నామకరణం చేసింది. మొత్తం 10,924 పోస్టులను మంజూరు చేసింది. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకుని వీటి నియామకాలు చేపట్టనున్నారు. గతంలో వీఆర్వోలుగా పనిచేసి ప్రస్తుతం పలుశాఖల్లో ఉన్న 6 వేల మందిని గ్రామ పంచాయతీ పాలనాధికారులుగా నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. అదనంగా మరో 4వేల పోస్టులకు ప్రభుత్వం అప్లికేషన్లు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

## సింగిల్ గానే అధికారంలో వస్తాం..

- తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే..
- పదేళ్లు తమ హయాంలో ఎలాంటి ఇబ్బందులు లేవు
- మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాట్ కామెంట్స్

అక్షరదర్బార్, సిరిసిల్ల: తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దేనని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సింగిల్‌గా అధికారంలో వస్తామని ఉద్ఘాటించారు. బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయని.. అలానే సిరిసంపదలు ఉన్న తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. గోదావరి కన్నీటి గోస పేరిట గోదావరిఖని నుంచి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెలే కోరుకంటి చందర్ మహా పాదయాత్ర చేపట్టారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కోరుకంటి చందర్ మహా పాదయాత్ర ద్వారా ఇవాళ చేరుకున్నారు. పాదయాత్ర చేసి వచ్చిన వారితో కేసీఆర్ సమావేశమయ్యారు .ఈ సందర్భంగా కేసీఆర్ కీలక కామెంట్స్ చేశారు. పదేళ్లు తమ హయాంలో తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఇప్పుడు సమస్యల వలయంలో తెలంగాణ చిక్కుకుందని చెప్పారు. నాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మెడపై కత్తి పెట్టినా తెలంగాణ కోసం తాను ఎక్కడ వెనకడుగు వేయలేదని గుర్తుచేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని కేసీఆర్ తెలిపారు.



శనివారం
22.03.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక




## ఆత్మకూరులో చలివేంద్రం ప్రారంభం

అక్షర దర్బార్, ఆత్మకూర్: ఆత్మకూరు మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంద శ్వేత,మాజీ ఉపసర్పంచ్ పరికరాల వాసు, మాజీ వార్డు సభ్యులు కాడబోయిన రవి పాల్గొన్నారు.




## పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో తనిఖీ

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేటలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం డీఈవో వాసంతి తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, మాస్ కాపీలకు అవకాశం ఇవ్వద్దని, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



## జీవకోటికి ప్రాణాధారం నీరు

### హెచ్ఎం అచ్చ సుదర్శన్

అక్షర దర్బార్, పరకాల : ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఎం అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ.. భూమిపై జీవరాశుల మనుగడకు కావలసినది నీరు.. అటువంటి నీటిని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం జల ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కంచరాజు కుమార్, అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అటవీ భూముల కేటాయించాలి

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ
- అధికారులతో సమీక్షా సమావేశం



అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపుపై కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఐడీఓసీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాటారం, మహాదేవపూర్ మండలాల్లో ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపు, అలాగే రేగొండ మండలంలో బుద్దారం నుండి రామన్నగూడెం తండా వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన భూముల కేటాయింపు విషయమై అటవీ శాఖ అధికారులతో సమీక్షించారు. అటవీ, రెవెన్యూ, సర్వే, ఆర్ అండ్ బి, మెగా ప్రాజెక్టు అధికారులకు అవసరమైన భూముల కేటాయింపునకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, ఈ ఈ యాదగిరి, తహసీల్దార్లు, మెగా ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

- పుష్కరాల ఏర్పాట్లకు ప్రతిపాదనలు పంపించండి

సరస్వతి పుష్కరాలకు చేపట్టనున్న తాత్కాలిక ఏర్పాట్లకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. పుష్కరాల్లో భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నదిలో చలువ పందిళ్లు వేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నార్లపూర్ లో ఎమ్మార్పీఎస్ సంబురాలు



అక్షర దర్బార్, పరకాల : అలుపెరుగని పోరాట పటిమతో షెడ్యూల్ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడంతో నడికూడ మండలం నార్లాపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు బచ్చన్ మాదిగ ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరుపుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నార్లపూర్ గ్రామ మాదిగ కుల పెద్దలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, బ్లాకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, ఎస్సీ సెల్ నడికూడ మండల అధ్యక్షులు శనిగరపు సాంబయ్య, సాంబయ్య, మల్లేష్, మొండి, శ్రీధర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## డెడ్ లైన్ ఏప్రిల్ 14

- ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులపై అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను ఏప్రిల్ 14వ తేదీ వరకు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కుడా వైస్ ఛైర్మెన్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్ లతో కలిసి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిపై కుడా, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్టీసీ, అధికారులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పీ దుర్మరణం

- వాకింగ్ వెళ్లగా ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు
- స్పాట్ లోనే నందీశ్వర్ బాబ్జీ మృతి
- హయత్ నగర్ పీఎస్ పరిధిలో ఘటన




అక్షరదర్బార్, హైదరాబాద్: రోడ్డు ప్రమాదంలో అడిషనల్ ఎస్పీ మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మారెడ్డిపాలెం వద్ద శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. హయత్‌నగర్ సీఐ నాగరాజు గౌడ్ కథనం మేరకు.. లక్ష్మారెడ్డిపాలెం ప్రాంతంలో నివాసం ఉండే అడిషనల్ ఎస్పీ నందీశ్వర్ బాబ్జీ (50) శనివారం తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లారు. సుమారు 4.40 గంటల ప్రాంతంలో హనుమాన్ టెంపుల్ సమీపంలో హైవేను దాటుతుండగా.. అబ్దుల్లాపూర్ నుంచి హయత్‌నగర్ వైపు వెళ్తున్న ఏపీలోని నూజివీడు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో అతడు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లుగా గుర్తించారు. డీజీపీ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న నందీశ్వర్ బాబ్జీ ఇటీవలే అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొందినట్లుగా తెలుస్తుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా సీఐ వెల్లడించారు.

## శ్రీవేదలో సెల్ఫ్ గవర్నమెంట్ డే

- ఒకరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులు
- తోటి విద్యార్థులకు విద్యా బోధన



అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలం పెద్దకొడపాకలోని శ్రీ వేద పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ఎంగా కొయ్యడ శివ, డీఈవోగా అయాన్, డిప్యూటీ డీఈఓగా హర్షిణి, ఎంఈఓగా హరిణి, ఉపాధ్యాయులుగా శ్రీ సాక్షిత్, కార్తీక్, హిమశ్రీ, మేఘన, హార్దిక్ కుమార్, అవంతిక, వర్షిత్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి పాల్గొన్నారు.




# దొంగలు దొరికిండ్రు

- ముగ్గురు చైన్ స్నాచర్లతోపాటు దొంగ అరెస్టు
- 77 గ్రాముల బంగారంతోపాటు రూ. 8 లక్షల నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీపీ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హన్మకొండ: మూడు వేర్వేరు ఘటనల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు చైన్ స్నాచర్లతోపాటు కారులో డబ్బుల బ్యాగును చోరీ చేసిన కారు డ్రైవర్‌ను పోలీసుల అరెస్టు చేశారు. ఈ మూడు సంఘటనల్లో పోలీసులు సుమారు 4 లక్షల 90 వేల రూపాయల విలువగల 77.750గ్రాముల బంగారంతోపాటు ఎనిమిది లక్షల పది వేల నగదు, ఒక ఆటో, ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టులకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడించారు.

## హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో..

వరంగల్ కోటకు చెందిన చాపర్తి రాజేష్ (30) ఇస్త్రీ షాపు నిర్వహిస్తూ దీని ద్వారా వచ్చే అదాయం సరిపోకపోవడంతో చైన్ స్నాచింగ్ ద్వారా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా ఈనెల 11న హనుమకొండ రెడ్డి కాలనీలో ఒంటరిగా వెళ్ళుతున్న మహిళ మెడలో వున్న రెండున్నర తూలాల బంగారు గొలుసును ద్విచక్ర వాహనంపై బలవంతంగా లాక్కోని తప్పించుకొని పోయాడు. కేసు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు, సీసీఎస్ పోలీసులతో కలిసి దర్యాప్తు చేసి ఈ రోజు ఉదయం పెద్దమ్మగడ్డ ప్రాంతంలో అరెస్టు చేశారు. నిందితుడు గతంలో ఇదే తరహాలో నాలుగు చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు.

## కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో..

హన్మకొండకు చెందిన తాళ్ళపల్లి సంపత్ కుమార్ (39) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ, వచ్చిన డబ్బులతో బెట్టింగ్ యాప్‌ల ద్వారా బెట్టింగ్ కాసి డబ్బులు నష్టపోయి ఆటో రుణానికి సంబంధించి నెలసరి వాయిదాలు కట్టకపోవడం సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఈ కేసులోని మరో నిందితుడు ఇచ్చిన సలహా మేరకు ఈ ఇద్దరు నిందితులు నిన్న కిరాణ షాపులో బిస్కెట్ ప్యాకెట్ కొనుగోలు చేస్తున్నట్లుగా నటిస్తూ సదరు కిరణాం షాపు యజమానురాలి మెడలోని రోల్డ్‌గోల్డ్ గొలుసును లాక్కోని అక్కడి నుండి ఆటోలో పారిపోయారు. ఈ ఘటనపై కాజీపేట పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టారు. నిందితులను ఈరోజు ఉదయం ఫాతిమా సెంటర్‌లో అరెస్టు చేసి వీరి నుండి రోల్డ్‌గోల్డ్ గొలుసు సూమారు 15వేల రూపాయల విలువ గల 2.750 గ్రాముల బంగారంతో పాటు ఒక ఆటో, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## కేయూసీ పరిధిలో..

కర్నాటకకు చెందిన నిందితుడు కార్తీక్ (35) ప్రస్తుతం వనస్థలిపురంలో నివాసం వుంటున్నాడు. గత రెండు సంవత్సరాలుగా హైదరాబాద్‌కు హోటళ్ళ వ్యాపారం నిర్వహించే స్వాతి కిరణ్ వద్ద కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు. కారు యాజమాని తన వ్యాపార భాగస్వామి గూడమల్ల వినయ్‌కుమార్ కలిసి కారులో ఈనెల 18న కాజీపేటకు వచ్చారు. హోటల్ వ్యాపారం లావాదేవీల సంబంధించి రూ. 8 లక్షల డబ్బు బ్యాగును తాను ప్రయాణిస్తున్న కారులో వెనుక భాగంలో భద్రపర్చాడు. రాత్రి 9 గంటలకు భీమారంలో ఒక హోటల్‌లో రూంలో సేదతీరిన వ్యాపారస్తులు నిందితుడైన కారు డ్రైవర్ భోజనానికి వెళ్తున్నట్లు వెళ్ళి కారులో వ్యాపారస్తులు భద్రపర్చిన ఎనిమిది లక్షల రూపాయల బ్యాగ్‌ను దొంగలించి అక్కడి నుండి పారిపోయాడు. దర్యాప్తు చేపట్టిన కేయూసి ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్ ఈ రోజు ఉదయం హైదరాబాద్ వనస్థలిపురంలో నిందితుడుని అరెస్టు చేసి అతని వద్ద వున్న 8లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీపీ సన్ ప్రీత్ సింగ్

# ప్రముఖ కంపెనీల పేర్లతో ఘరానా మోసం

- గడువు తీరిన పురుగు మందులు విక్రయిస్తూ సొమ్ము..
- ముఠాలోని ఏడుగురి నిందితుల అరెస్ట్
- ఒకరు పరారీలో.. మరొకరు జైలులో..

అక్షరదర్బార్, హన్మకొండ క్రైం : అమాయక వ్యవసాయదారులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతోపాటు గడువు తీరిన పురుగు మందులు విక్రయిస్తున్న ముఠాలోని ఏడుగురిని టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఒకరు పరారీలో వుండగా, మరొకరు ప్రస్తుతం జైలులో వున్నారు. నిందితుల నుండి పోలీసులు సుమారు 78 లక్షల 63 వేల విలువ నకిలీ మందులు, విత్తనాలు, తయారీ మిషనరీ, ప్రింటింగ్ సామగ్రి, రెండు కార్లు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఇరుకుల్ల వేదప్రకాశ్, మహ్మద్ సిద్దిక్ ఆలీ, నూక రాజేష్ ఆలియాస్ రాజు, యల్లం సదాశివుడు, ఎండీ రఫీక్, ఆళ్లచేరువు శేఖర్, పొదిళ్ళ సాంబయ్య, విష్ణు వర్ధన్ (ప్రస్తుతం పరారీలో వున్నాడు), ముద్దగుల ఆదిత్య (ప్రస్తుతం జైలులో) ఉన్నారు. అరెస్టుకు సంబంధించి సీపీ సన్‌ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడించారు.

## ప్రధాన నిందితుడి సమాచారంతో..

పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా మట్టెవాడ బొడ్రాయి ప్రాంతంలోని ప్రధాన నిందితుడు ఇరుకుళ్ళ వేదప్రకాశ్ ఇంటిపై దాడి చేశారు. మరో ముగ్గురు నిందితులు సిద్దిక్, రాజేష్, సదాశివుడును అదుపులోకి తీసుకొని ఇంటి నుండి పెద్ద మొత్తం నకిలీ, గడువు తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను మట్టెవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించిన అనంతరం విచారించగా.. ప్రధాన నిందితుడైన ఇరుకుళ్ల వేదప్రకాశ్ సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో స్థానికంగా వుండే పురుగు మందుల వ్యాపారస్తుల నుండి పెద్ద మొత్తంలో కాలం తీరిన పురుగు మందులను కోనుగొలు చేయడంతోపాటు స్థానిక పురుగు మందుల కంపెనీ ప్రతినిధి అయిన మరో నిందితుడు సిద్దిక్ వద్ద కొనుగొలు చేసేవాడు. ఈ విధంగా కొనుగోలు చేసిన గడుగు తీరిన పురుగు మందులతో పాటు, మరో ఇద్దరు నిందితులైన ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్, ప్రస్తుతం జైలులో వున్న ఆదిత్యల నుండి ప్రముఖ పురుగు కంపెనీలైన దనూక, టాటా,ర్యాలీస్, బెయర్, అడ్మాతోపాటు మరికొన్ని కంపెనీ పేర్లతో తయారు చేసిన నకిలీ పురుగు మందులను కొనుగోలు చేసేవాడు. ఈ విధంగా సేకరించిన గడువు తీరిన పరుగు మందులతోపాటు, నకిలీ పురుగు మందులను మిగితా నిందితులకు విక్రయించేవారు. ఈ నకిలీ పురుగుల మందులను కొనుగొలు చేసిన నిందితులు వీటిని స్థానికంగా వున్న వ్యవసాయదారులకు విక్రయిస్తూ మోసగించేవారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, వరంగల్ ఏసీపీలు మధుసూదన్, నందిరామ్ నాయక్, ఇన్స్పెక్టర్లు ఎస్ రాజు, గోపి, ఎస్ఐలు వంశీకృష్ణ, నవీన్, ఆర్.ఎస్.ఐ భాను ప్రకాశ్, ఏఏఓ సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్స్ సురేష్, సురేందర్, సాంబరాజు, శ్రీనివాస్, సతీష్ కుమర్, నాగరాజును సీపీ అభినందించారు.

# ఇసుక క్వారీల్లో దాహార్తి వేదన!

- కనీస సౌకర్యాలు కల్పించని అధికారులు
- మెయింటనెన్స్ పేరుతో ఛార్జీలు వసూలు
- కనీసం కన్నెత్తి చూడని ఆ అధికారి
- పట్టించుకోవాలంటూ డ్రైవర్ల వేడుకోలు

అక్షర దర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో ఇసుక లారీ డ్రైవర్ల దాహార్తి వేదనలు మిన్నంటుతున్నాయి. అసలే నిండు ఎండాకాలం పైగా గోదావరి తీరం కావడం తో ఉక్కపోతల నడుమ ఇసుక లారీ డ్రైవర్ల దాహర్తి కేకలు వర్ణనాతీతమనే చెప్పుకోవచ్చు. రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 1000 మంది ఇసుక లారీలతో డ్రైవర్లు ఈ ప్రాంతంలోని ఇసుక క్వారీలకు వస్తుండగా కనీస సౌకర్యాలు కల్పించడంలో సంబంధిత శాఖ విభాగం ఫెయిల్ అయ్యిందని లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ సైట్ నుండీ ఇసుక డీడీ బుక్ చేసుకునేటప్పుడే ఒక్కో లారీకి సర్వీస్ ఛార్జ్ పేరుతో రూ.130, రోడ్డు డ్యామేజ్ పేరుతో రూ.300లు ఛార్జీలు సంబంధిత డిపార్ట్‌మెంట్ వసూలు చేస్తుందని అందులో కొంతైనా కనీసం త్రాగు నీటి సదుపాయం కల్పించకుండా తీవ్రం ఇబ్బందులకు గురి చేస్తుందని డ్రైవర్లు వాపోతున్నారు. అక్కడున్న సిబ్బందిని అడిగితే నీళ్లు లేవు ఎక్కడికెళ్లి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ దురుసుగా వ్యవహరిస్తున్నారని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస మానవత్వంతోనైనా సంబంధిత అధికారులు స్పందించి తమ దాహార్తిని తీర్చాలంటూ డ్రైవర్లు వేడుకుంటున్నారు.

## - కనీసం కన్నెత్తి చూడని ఆ అధికారి

ఇసుక క్వారీల్లో జరుగుతున్న వ్యవహారాలపై ఎప్పటికప్పుడు అలెర్ట్ గా ఉండి పర్యవేక్షించాల్సిన సంబంధిత శాఖ అధికారి కనీసం ఆ వైపు కన్నెత్తి కూడా చూడట్లేదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. క్వారీల్లోని స్థితిగతులు, పరిస్థితులు, ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సింది ఉండగా ఆ అధికారి అస్సలే పట్టించుకోడనే పేరును మూటగట్టుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఆ అధికారిని సంప్రదించాలంటే ముందుగా కార్యాలయంలోని ఓ సిబ్బందితోనే మాట్లాడాలని ఆ తర్వాతనే లైన్ లోకి వస్తాడనే టాక్ నడుస్తోంది. ఏది ఏమైనా ఇసుక విధానంపై ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని భావిస్తుండగా అందుకు విరుద్ధం గా వ్యవహరిస్తున్న ఆ అధికారి తీరు విమర్శలుకు తావి స్తోంది. ఇసుక క్వారీల్లో తాగునీటి వసతి కల్పించాలని రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం ఉపాధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాస్ నాయుడు అధికారులను కోరారు.




Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : aksharadarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915